


మేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# ఫీజులు ఇచ్చి ప్రైవేట్ విద్యాసంస్థలకు వెళ్ళొద్దు...

- నాణ్యమైన విద్య కోసం ప్రయత్నిస్తా
- అగ్రికల్చర్, ఫార్మసీ, ఎంబిఎ కళాశాలలు తెస్తాం
- రాజకీయాలు కాదు... విద్యార్థుల అభ్యున్నతే ముఖ్యం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాజకీయాల కంటే విద్యార్థుల భవిష్యత్తే తనకు ప్రధానం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ఫస్ట్ – వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శతశాతం కార్యక్రమానికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాలుగు ఐదు సంవత్సరాలు మీ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. మీ సొంత పనుల్లో పడి పిల్లలను పట్టించుకోకపోతే పిల్లలు తప్పు దారి పట్టే అవకాశం ఉంటుందని ఆయన తల్లిదండ్రులను హెచ్చరించారు. కాటికి చేరే వరకు మనం గర్వంగా జీవించేలా మన పిల్లలను మనం తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి రోజూ పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత దయచేసి టివిలు, సెల్ ఫోన్ లను కట్టి పెట్టాలని ఆయన సూచించారు. మీరు చేసే చిన్న త్యాగమే మీ పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. తల్లిదండ్రుల కృషి లేనిదే ఎవరూ ఉన్నత శిఖరాలకు చేరుకోలేరన్నారు. అందుకు ఉదాహరణ బ్యాట్మెంటన్ క్రీడాకారిణి పివి సింధు అని, ఆమె బ్యాట్మెంటన్ లో ప్రపంచ స్థాయిలో రాణించిందంటే వారి తల్లిదండ్రులు చేసిన త్యాగం, కృషి తెరవెనుక ఎంతో ఉందన్నారు. మన పిల్లలు మన మహబూబ్ నగర్ లోనే చదువుకోవాలనే ఉద్దేశం తో గత 20 నెలలోనే మన మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో కొత్తగా ఇంజనీరింగ్, లా కళాశాల తెచ్చామని, అంతే కాకుండా ఐఐఐటి కళాశాలను సైతం మహబూబ్ నగర్ కు తీసుకురావడంలో సఫలీకృతం కావడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఫార్మసీ, అగ్రికల్చర్, ఎంబిఎ లాంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను మన పిల్లల భవిష్యత్తు కోసం తెస్తామన్నారు. మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు వందమందికి తక్కువ కాకుండా ఐఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందాలనే లక్ష్యం తో ఉపాధ్యాయులు పని చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ పిల్లల కన్నా, మన మహబూబ్ నగర్ పిల్లలు దేనిలోను తీసిపోరన్నారు. మన మహబూబ్ నగర్ బిడ్డ అనన్య రెడ్డి సివిల్ సర్వీసెస్ లో దేశంలోనే మూడవ ర్యాంకును సాధించిందని ఆయన గుర్తు చేశారు. మీ పిల్లలు కూడా అలాంటి లక్ష్యాలను చేరుకుంటే చూడాలని తనకు ఉందన్నారు. డబ్బులు ఖర్చుచేసి మీ పిల్లలను ప్రైవేటు విద్యాసంస్థలలో చదివించవద్దు అని ఆయన హితవు పలికారు.

మిగతా 2లో

## డిజిటల్ లైబ్రరీ, స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు భవనాన్ని పరిశీలించిన

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** విద్యార్థులు,యువత భవిష్యత్తు కోసం డిజిటల్ లైబ్రరీ, స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం తాత్కాలిక ఏర్పాట్లు వేగంగా పూర్తి చేసి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని బి.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయ భవనంలో తాత్కాలిక డిజిటల్ లైబ్రరీ, స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా బి.ఎస్.యెన్.ఎల్ కార్యాలయ భవనంలో డిజిటల్ లైబ్రరీ,గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన పనులను చేపట్టాలన్నారు. భవన వసతులు పరిశీలించి, అవసరమైన సౌకర్యాలను సమకూర్చాలని సూచించారు. అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేసి, కావలసిన పరికరాలు, సామగ్రి,మౌలిక వసతులను సమకూర్చాలని ఆదేశించారు. విద్యార్థులకు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించే విధంగా ఏర్పాట్లను చేపట్టాలన్నారు.ఈ పనులన్నింటిని పర్యవేక్షించి, కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు ఎల్‌డిఎం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుతో విద్యార్థులు పుస్తకాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఆన్‌లైన్ తరగతులు, పోటీ పరీక్షలకు అవసరమైన సదుపాయాలతో పాటు, నూతన కోర్సులు వంటి అంశాల్లో వారికి ఈ కేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా యువత ఉపాధి అవకాశాలకు అవసరమైన శిక్షణలను పొందగలరని అన్నారు. విద్య, జ్ఞానం, ఉపాధి, వ్యక్తిత్వ వికాసం అన్నింటినీ ఒకే వేదికపై అందించే ఈ కేంద్రం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రావు, బి.ఎస్.ఎన్.ఎల్ సబ్ డివిజనల్ ఇంజనీర్ లక్ష్మి కాంత్, బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు ఎక్కువ.. టీచర్లకు జీతాలు తక్కువ

- ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించి పేద విద్యార్థులను ఆదుకోవాలి.
- టీచర్లకు వారి శ్రమకు తగిన వేతనాలివ్వాలి.
- ట్రిపుల్ ఐటీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.
- ప్రైవేట్ టీచర్ల సమస్యను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతా.
- విద్యా ప్రమాణాల పెంపు కోసం కృషి చేస్తా.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ.



**జడ్చర్ల రూరల్ ,మేజర్ న్యూస్:** ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు ఎక్కువగా ఉంటాయని, అయితే ఆ పాఠశాలల్లో పని చేసే టీచర్లకు మాత్రం జీతాలు చాలా తక్కువగా ఉంటాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రైవేటు టీచర్ల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని వారి సమస్యలను అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. మార్కులు తక్కువ ఉంటే ఎవరు సిఫార్సు చేసినా ట్రిపుల్ ఐటీలో సీట్లు రావని, అందుకే విద్యార్థులు కష్టపడి చదివి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీని సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు. మంగళవారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జేఆర్ఎస్ఎంఎ అవార్డు ప్రదానోత్సవ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ,"గురువే గోవిందుడు %-% ఉపాధ్యాయుడే భవిష్యత్తుకు మార్గదర్శి. ఒక వైద్యుడు ఒక్క రోగిని కాపాడతాడు, ఒక ఇంజనీరు ఒక్క ప్రాజెక్టు నిర్మిస్తాడు కానీ ఉపాధ్యాయుడు ఒక తరాన్ని తీర్చిదిద్దుతాడని" కితాబిచ్చారు. టీచర్లు అందిస్తున్న జ్ఞానం వల్లే సమాజం అభివృద్ధి దిశగా సాగుతోందని చెప్పారు. నేటి పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగడానికి కారణం గురువులు మాత్రమేనని పేర్కొన్నారు. టీచర్లు ఏడాదిలో 365 రోజులు కూడా పని చేస్తారన్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే కేవలం ఉద్యోగం కాదని, అది ఒక త్యాగం, ఒక సేవ అని నిస్వార్థంగా సమాజం కోసం, విద్యార్థుల కోసం టీచర్లు అందిస్తున్న సేవకు ఈ అవార్డులు ఒక గుర్తింపు అని చెప్పారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడటంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కూడా అపారమైనదనీ అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా ప్రమాణాలు మరింత పెంచడానికి తాను, తన వంతుగా కృషి చేస్తానని పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి చేస్తానని, డిజిటల్ ఎడ్యుకేషన్ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి కృషి చేస్తానన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో యజమాన్యాలు పేద విద్యార్థులకు ఫీజులను తగ్గించి అందరూ చదువుకొనేందుకు అవకాశం ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. అధిక ఫీజులతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలను పెంచి వారిని ఆదుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ సమస్యలకు సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అవకాశం వస్తే మాట్లాడుతానని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తే జడ్చర్ల సమీపంలో ఉన్న త్రిబుల్ ఐటీ పాఠశాలలో చదువుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. కటాఫ్ కంటే తక్కువ మార్కులు వచ్చినప్పుడు ఎమ్మెల్యే కాదు కదా సీఎం చెప్పినా ట్రిపుల్ ఐటీలో సీటు రాదని, అందుకే విద్యార్థులు కష్టపడి చదువుకోవడం ద్వారా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని హితవు పలికారు. రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలను అందరితో కలిసి ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు. కాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, స్థానిక కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
17 సెప్టెంబర్ 2025

# ఫీజులు ఇచ్చి ప్రైవేట్ విద్యాసంస్థలకు వెళ్ళొద్దు...

(మొదటిపేజీ తరువాయి)




ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సైతం విద్యార్థులకు కావల్సిన అన్ని రకాల వసతులు సౌకర్యాలు కల్పించామని, నాణ్యమైన విద్యను అక్కడ అందిస్తుమన్నారు. మీ పిల్లలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిస్తే వారికి మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులు 114 మందికి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మరియు ఫార్మసీ లలో సీట్లు ఉచితంగా పొందారని ఆయన గుర్తు చేశారు. తాను రాజకీయాలకోసం ఈ కార్యక్రమం చేయడం లేదని స్పష్టం చేశారు. అనంతరం వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో కాని, దేశంలోని ఏ నియోజకవర్గం లో గాని ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన నాయకుడు కనిపించలేదని ఆయన చెప్పారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ తన కుటుంబ సభ్యులు అన్నట్లుగా వారి బాగోగులు చూసే ఇలాంటి ఎమ్మెల్యే మన మహబూబ్ నగర్ కు లభించడం అదృష్టం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, రామకృష్ణ మఠం నిర్వహకులు రాజమల్లేష్, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేడు మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో, తెలంగాణ విమోచన దినం,ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ,బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హాజరుకానునట్లు మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా రక్తదాన శిబిరాన్ని మండల పరిధిలోని బిజెపి పార్టీ శ్రేణులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## సెప్టెంబర్ 17 - నిజమైన తెలంగాణ వీలీన దినోత్సవం



**పాలమూరు మేజర్ న్యూస్ :** 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందినా, తెలంగాణ ప్రజలకు ఆ స్వేచ్ఛ అందలేదు. నిజాం నియంతృత్వ పాలనలో, రజాకారుల భయానక ఉగ్రవాదంలో ప్రజలు బానిసల జీవితమే గడిపారు. అప్పట్లో “వెట్టి చాకిరీ” అనే బానిస వ్యవస్థలో దళితులు, గిరిజనులు, పేద కూలీలు, కర్షకులు వేతనం లేకుండా భూస్వాముల (దొరల) వద్ద పనులు చేయాల్సి వచ్చేది. స్త్రీలు, పిల్లలు సైతం అణచివేతకు గురయ్యారు. ఇది కేవలం ఉత్సవం కాదుఇది చరిత్రకు గౌరవం, ప్రజా వీరుల త్యాగాలకు న్యాయం. రైతులు, దళిత, గిరిజన, ఓబీసీ, మైనారిటీ, మహిళ ల అందరి పోరాట ఫలితం సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినం. స్వేచ్ఛ బిక్ష కాదు పోరాడి సాధించుకోవాలని నేటి సమాజానికి గుర్తుచేస్తుంది. ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం అయితే, సెప్టెంబర్ 17 తెలంగాణ వీలీన దినోత్సవం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతూ, మన చరిత్రకు గౌరవం చెల్లిస్తోంది. ఇది ప్రజల గర్వకారణం, తెలంగాణ ఆత్మ గౌరవ దినంగా “తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకుందాం.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కేశవరావుపల్లి గ్రామం నుండి కొల్లూరుకు వెళ్లే మూలమలుపు రహదారి పక్కన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపక్కల చెట్లు,పొదలు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించలేనంత దట్టంగా పెరగడం వలన తరచూ ఈ రోడ్డుపైన ప్రమాదాల సంభవిస్తున్న విషయాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ నరేందర్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా అందుకు పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి చర్యలు చేపట్టి రోడ్డుకు అడ్డంగా వచ్చిన చెట్ల కొమ్మలను,దట్టంగా అల్లుకున్న తీగలను తొలగించడం జరిగింది.పంచాయతీ కార్యదర్శి పని తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నేరాలపై కఠిన చర్యలు - ఎస్పీ డి. జానకి




**పాలమూరు మేజర్ న్యూస్:** నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీడీ జానకి అధికారులకు సూచించారు. మంగళ వారం పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశం లో ఆమె మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , ప్రతి కేసును పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ,పోక్సో కేసులను విపులంగా సమీక్షించి పరిష్కార మార్గాలు సూచించారు.సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు ఎన్.బీ.రత్నం, వెంకటేశ్వర్లు,రమణ రెడ్డి, సీఐ, ఎస్సైలు, ఎస్ హెచ్ ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్.జి.ఎఫ్-మండల టోర్నమెంట్ -పిడి రామ్ కళ్యాణ్ జి ఆధ్వర్యంలో నిర్వహణ



**జడ్చర్ల రూరల్ మేజర్ న్యూస్ :** జెడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ బాదేపల్లి క్రీడా ప్రాంగణం లో సోమవారం మరియు మంగళవారం అండర్ -17 బాలురు బాలికలు అండర్-14 బాలురు ,బాలికలు కబడ్డీ , ఖో-ఖో ,వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. మంగళవారం క్రీడా పోటీలు ముగిసాయని ఫిజికల్ డైరెక్టర్ ఎం . రామ్ కళ్యాణ్ జి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.పిడి రామ్ కళ్యాణ్ జి వివరాలు తెలియజేస్తూ,ఓవరాల్ ఛాంపియన్ గా జడ్పిహెచ్ఎస్ బాయ్స్ బాదేపల్లి నిలువగా తర్వాతి స్థానాలలో మైనార్టీ గురుకుల, ప్రేరణ బ్రిలియంట్ స్కూల్, సెయింట్ ఆగ్నెస్ నిలిచాటని తెలిపారు.క్రీడా పోటీలను జడ్చర్ల మండల విద్యాధికారి మంజులాదేవి ,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రామ్ కళ్యాణ్ జి. వడెన్న, జెడ్ పి పాఠశాల బాయ్స్ బాధేపల్లి ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ పాల్గొన్నారు. క్రీడా పోటీలనిర్వహణకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులకు పిడి కళ్యాణ్ జి ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో జడ్చర్ల మండలకేంద్రం నుండి మెరుగైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేలా కృషి చేస్తామని అన్నారు.క్రీడా పోటీల్లో పాల్గొన్న పలు పాఠశాల యాజమాన్యాల కు ధన్యవాదాలు తెలిపారు.క్రీడల ముగింపు అనంతరం బహుమతుల ప్రధానోత్సవ జెడ్ పి ఎచ్ ఎస్ బాయ్స్ బాధేపల్లి ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ,ఎస్ జి ఎఫ్ కార్యదర్శి డాక్టర్ శారదా బాయ్ ,వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుమండ్ల నిరంజన్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సోమ్లా నాయక్, ఖాజా , ప్రశాంతి, శివ ప్రసాద్,విజయ్ ప్రసాద్,సందీప్, బన్నీ రాజ్, సుస్మిత్, స్వామి, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## దివిటి పల్లి రైల్వే స్టేషన్ దగ్గర పుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** డివిటి పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీకి వెళ్లే ప్రజల కోసం రైల్వే స్టేషన్ దగ్గర ఫుట్టు ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు మాట్లాడుతూ సీపీఎం పోరాట ఫలితంగా ప్రభుత్వం దివిటీ పల్లి లో 1024 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిందని తెలిపారు. డబల్ బెడ్రూంలో ఉండే పేదలు కూలి పనులు, ఇతర అవసరాలకు వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారని తెలిపారు. వర్షాల కారణంగా అండర్ బ్రిడ్జి కింద నీరు చేరి పాద చారులకు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రహరీ గోడ బయటికి ,ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఎక్స్టెన్షన్, రౌండ్ గేటును ఏర్పాటు చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి చంద్రకాంత్, నాయకులు జి రాజ్ కుమార్, వరదగాలన్న, గంగిద్దుల రాములు, ఇసుకఆంజనేయులు,రాజు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడినంత యూరియా ఇవ్వాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైనంత యూరియా సరఫరా చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో ముందస్తు వర్షాలకు రైతులు అధిక మొత్తంలో పంటలు సాగు చేయడం జరిగింది సకాలంలో ఏరియా వేస్తేనే పంటలు ఏపుగా పెరిగి సరిపడినంత దిగుమతి వస్తుంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై చిత్తశుద్ధితో డిమాండుకు తగ్గ యూరియాను రాష్ట్ర ప్రభుత్వం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, సహాయ కార్యదర్శి బి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రాములు, కనకప్ప, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## పియు స్థాతకోత్సవానికి కలెక్టర్ కు ఆహ్వానం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు పాలమూరు విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 16 న నిర్వహించే 4వ స్నాతకోత్సవ కార్యక్రమ ఆహ్వాన ప్రతినిజిల్లామంగళవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికు కలెక్టర్ చాంబర్లో అందజేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పాలమూరు విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవానికి హాజరవుతానని కలక్టర్ హాజరవుతారని వీసీ తెలిపారు.

## ఎమ్మెల్యేకు శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రిక



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామ పరిధిలో గల ప్రముఖ ప్రఖ్యాతిగాంచిన పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 22వ,తేదీ నుండి వచ్చేనెల 2వ,తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నారు.మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి పర్వతాపూర్ మైసమ్మ దేవీ నవరాత్రుల ఆహ్వాన పత్రికను,ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఆలయ ఈవో నరసింహులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖచ్చితంగా నవరాత్రి ఉత్సవాలకు హాజరవుతానని,ఉత్సవాలను ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు,గ్రామ పెద్దలు బక్క బాలయ్య,మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఎయిడ్స్ పట్ల ప్రజలకు, యువతకు, విద్యార్థులకు వ్యాధినివారణ, చికిత్స,బాధితుల పట్ల సమాజంలో ఉన్న అపోహలు, వివక్షతను తొలగించేందుకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా అదనపు వైద్యాధికారి డా.శశికాంత్ ఆధ్వర్యంలో వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో,యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆటపాటలతో కళాప్రదర్శనతో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎవరికైనా ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైనా సందేహాలు ఉంటే 1097టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెన్నెల కల్చరల్ అకాడమీ డైరెక్టర్ రవిశంకర్,కళాకారులు చెన్నయ్య, వెంకటేష్, ఝాన్సీ, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు లక్ష్మి,రేచర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా లెవెన్ నాట్ ఫోర్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని జేజేఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా జి. స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి. విజయకుమార్, కార్యదర్శి గా యమ్. పాండు, అదనపు కార్యదర్శి గా కే.సోమేశ్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వేమునూరి వెంకటేశ్వర్లు, జీ. సాయిబాబా వర ప్రసాద్ పాల్గొని నూతన కమిటీని అభినందించి మాట్లాడారు. ఉద్యోగుల హక్కులు, సమస్యలపై పనిచేయాలని, యూనియన్ నియమ నిబంధనలను పాటిస్తూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో టీజీఎస్ పీడీసీఎల్ డిస్కం అదనపు కార్యదర్శి భాస్కర్ రెడ్డి, వెంకన్న, సలహాదారులు జనార్దన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రావాల్సిన 600 కోట్లు (స్కాలర్షిప్ - రియంబర్స్మెంట్) ప్రతిఒక్క రుపాయి విడుదల చేసేవరకు ఉద్యమం ఆగదు: ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో జూదం ఆడుతోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల చదువుకు ప్రాణాధారం అయిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం మూలం నుండి దెబ్బతీస్తోందని ఆరోపించారు. 20 నెలలు గడిచినా రూ.8,300 కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు చదువు మానేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని తీవ్రంగా విమర్శించిన అర్జున్ సాతర్ల, బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విప్లవాత్మక నిరసనలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు కలెక్టర్ ని కలిసి, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ మొత్తాలను వెంటనే విడుదల చేయాలని అధికారికంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, నగర కార్యదర్శి కార్తీక్, బంటి, మనోహర్, కుమార్, శంకర్, భరత్, నితిన్, రూపేష్, వెంకటేష్, నందు, సంతోష్, జగదీష్, శశాంక్, గణేష్ , పరమేష్, అభిషేక్, చక్రి, దిలీప్,మరియు పాల్గొన్నారు.

### అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం.



అచ్చంపేట మేజర్ న్యూస్ : అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో మంగళవారం జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ జిల్లా మరియు కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఏనుగొండ మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ విజయపాల్ 35 మంది కంటి రోగులను పరీక్షించి వీరిలో 22 మందికి కంటి శుక్లములు ఉన్నట్లు నిర్ధారించి వీరిని క్యాటరాక్ట్ ఆపరేషన్ నిమిత్తమై కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఏనుగొండ మహబూబ్ నగర్ కు ప్రత్యేక అంబులెన్స్ వాహనంలో తీసుకొని వెళ్లారు. వీరికి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి ఆపరేషన్ తర్వాత అచ్చంపేటలో వదిలిపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో రిటైర్డ్ ఆప్తాలమిక్ అధికారి సిహెచ్. గణేష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### పూల తోటల సాగుతో అధిక దిగుబడిలికెవిఎన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** పూల తోటల సాగుతో అధిక దిగుబడి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని రైతు జయప్రదరావు సాగు చేసే గులాబీ తోటను సందర్శించి పూల మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అనుబంధంగా పండ్ల తోటలతో పాటు పూలతోటలను రైతులు సాగు చేస్తే అధిక దిగుబడిని పొందవచ్చునని అన్నారు. ప్రభుత్వ పరంగా పూల తోటల సాగుకు సబ్సిడీ లభిస్తుందని ఆసక్తిగల రైతులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ గఫూర్ బుచ్చిరెడ్డి సురేష్ రైతు జయప్రదరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**చారకొండ: మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కల్లు సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నారయణ్ సర్సింహరెడ్డి అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో 60 శాతం సబ్సిడీతో మంజూరైన స్ప్రింక్లర్ పైపులను మంగళవారం మండలంలోని సిరసనగం డ్లలో 10 మంది రైతులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో రైతులను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభతవం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం ఎనుముల రేవంత్రెడ్డి రైతు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రభత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్వో మహేశ్వరి, కడారి వెంకటయ్యయాదవ్, సందీప్ రెడ్డి, కొండల్ రెడ్డి, రామస్వామి, జంగయ్య, వెంకటయ్య, సైదులు, హనుమంత్రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు బుధవారం అచ్చంపేటకు రానున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మాజీ అచ్చంపేట శాసనసభ్యులు గువ్వల బాలరాజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరిన మొదటిసారి నేడు బుధవారం అచ్చంపేటకు వస్తున్న సందర్భంగా బిజెపి నేతలు నిర్వహించే భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి సోలానికి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ నేడు బుధవారం అచ్చంపేటలో మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు రాష్ట్ర పార్టీ ఆఫీసులో బిజెపిలో చేరిన తర్వాత అచ్చంపేట నల్లమల్ల గడ్డపై తొలిసారి17 వ తేదీ న అడుగుపెడుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అభిమానులు జాతీయ భావజాలం కలిగిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వారికి స్వాగతం పలకాలని,రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అవినీతి పాలను అంతం అందించడం కోసం ప్రజల పక్షాన పోరాటము చేసి రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి అచ్చంపేట ఎమ్మెల్యేని గెలిపించి కానుక ఇవ్వాలని మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, అమ్రాబాద్ ఎలక్షన్ ఇంచార్జి బల్మూరు జానకి, బిజెపి జిల్లా కార్యదర్శి వరికుప్పల అంజి, బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రామోజీ, నోముల చంద్రయ్య గౌడ్, నోముల శంకర్ గౌడ్, రాములు, రామకృష్ణ,అశోక్,బాలకృష్ణ, ప్రసాద్, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, శంకర్,డీజే రాజు, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం.......

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్లరాజేష్ రెడ్డి.....



**నాగర్ కర్నూల్ , మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లవేళలా అన్ని విధాలా సహకరిస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు మంగళవారం ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆడబిడ్డ వాసవి కన్యకా పరమేశ్వరి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు 55వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు డైరెక్టర్లు మహేష్ ఉజ్వల్ ఉత్సవకమీటి సాయి బాలాజీ సిండికేట్ నిర్వాహకులు హకీం రాజేష్ చంద్రశేఖర్ చందు రాజయ్య పాలాది యాదయ్య బాదం రమేష్ మాచిపెద్ది శ్రీనివాసులు మిడిదొడ్డి రాధాకృష్ణ బొడ్డు వెంకట రమణ పొలం రాజు ,గంధం ప్రసాద్ మాజీ ఎంపీపీ కోటయ్య మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తో పాటు ఆర్యవైశ్యులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన ఐజ తాయిక్వాండో కరాటే క్రీడాకారులు



**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో మూడవ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ తాయిక్వాండో ఛాంపియన్ షిప్ క్రీడలలో ఈనెల 12,13 మరియు 14 తేదీలలో మాస్టర్ కె.శ్రీహరి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి పాల్గొన్న సీనియర్ క్యాడెట్ మరియు జూనియర్ విభాగంలో ప్రతిభ చాటి 09 బంగారు, 04 వెండి, 05 కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన మాస్టర్ మధుకుమార్ , మాస్టర్ రమేష్, మాస్టర్ షేక్షావలి ఆచారి, మాస్టర్ సుధీర్ లు ఐజ పట్టణం స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో నడుస్తున్న తాయిక్వాండో అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి పతకాలను కైవసం చేసుకోవడం జరిగింది. ఈ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రీడల్లో బంగారు మరియు వెండి పతకాలు సాధించిన విద్యార్థులు ఉత్తరప్రదేశ్ లో జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో క్రీడల్లో పాల్గొంటారు. ఇలాగే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరెన్నో పతకాలను సాధించి ఐజ పట్టణానికి, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తమ విద్యార్థులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ట్రైనర్ నవదీప్ సాగర్, ఆనంద్ ఐజ పట్టణ తాయిక్వాండో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షం కార్యక్రమాల్ని విజయవంతం చేయాలి

### - బిజెపి మండల అధ్యక్షుడు గువ్వని నవీన్



**లింగాల, మేజర్ న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని నేటి నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో పలు సేవా నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో బిజెపి సేవా పక్షం కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా పక్షంలో భాగంగా 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమాజం పట్ల మన బాధ్యతను సేవా ఆవశ్యకతను సేవా పక్షం అభియాన్ కార్యక్రమం తెలియజేస్తుందని అన్నారు.మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు. 2047 నాటికి భారతన్ను ప్రపంచంలో నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. జీఎస్టీని తగ్గించి రైతులు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించారని పేర్కొన్నారు. మండల సేవా పక్షం కన్వీనర్ సాయి సాగర్ పక్షం రోజులపాటు చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

## యూరియా కోసం క్యూ కట్టిన రైతులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల దుకాణాల వద్ద మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు క్యూ కట్టారు. ఎంతకు రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కాగా ఎరువుల దుకాణం నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 275 బస్తాల యూరియా వచ్చిందని, అదేవిధంగా మంగళవారం ఉదయం మరో 275 బస్తాల యూరియా దిగుమతి అయినట్టు తెలిపారు, ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా అందిస్తున్నట్టు పేర్కొన్నారు, రైతులకు ఇబ్బంది లేకుండా అందరికీ యూరియా బస్తాలు అందేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని నిర్వాహకులు చెప్తున్నారు.


SRI VASAVI RAJA PRATHAP COLLEGE OF PHYSICAL EDUCZATION (B.PEd)

Macharam(vill),Jadcherla(M),Mahabub nagar (Dist).

B.P.Ed Spot Admissions 2025-2026

The following candidates allotted by convener PE-CET-2025 have not reported to the college till date He/she has to report the college on or before 22.09.2025 at 10am to 4 pm With original Certificates. otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in spot admission on 24-09-2025

| S.no. | Rank | Ht. No | Name | Category | Allotment Details | Sex |
|---|---|---|---|---|---|---|
| 1 | 164 | 10291 | SABAVATH UMESH NAIK | ST | REG-OPEN-UNR-GEN | M |
| 2 | 201 | 10481 | R CHARAN | BC-D | REG-BCD-UNR-GEN | M |
| 3 | 256 | 10617 | V SANJEEVA | ST | REG-OPEN-OU-GEN | M |
| 4 | 573 | 11416 | V VENKATESH | BC-D | REG-OPEN-OU-GEN | M |
| 5 | 755 | 10544 | NENAVATH MALLESH | ST | REG-OPEN-OU-GEN | M |
| 6 | 814 | 30783 | C SHIRISHA | BC-D | REG-OPEN-OU-FEMALE | F |
| 7 | 1006 | 11028 | RAMESH KETHAVATH | ST | REG-OPEN-OU-GEN | M |

1.Left over/dropout/vacancy=51 TIME:10.00AM TO 4.00 PM

2.Eligibility PE-CET Qualified

3. CONTACT NUMBERS:9581936101,9676694699,

## ఘనంగా వైష్ణవ కృష్ణాష్టమి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ- అనురాధ దంపతులు**



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయంలో ప్రతి ఏటో జరిగే వైష్ణవ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా సోమవారం రాత్రి జరిగినాయి. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అనురాధ దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని పల్లకిలో ఊరేగించి అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన యాదవ యువకులు ఊట్లు కొట్టే కార్యక్రమంలో ఉత్సవ భరితంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వేముల నరసింహారావు, ఈవో నరసింహులు, పాలక మండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, స్వరూప రెడ్డి, బుధగం శ్రీనివాస్ గౌడ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, మోహన్ గౌడ్,తిప్పర్తి నరసింహారెడ్డి, ఇంద్రారెడ్డి,గోవర్ధన్ రెడ్డి, శేఖర్ గౌడ్, పానం సైదులు, సుదర్శన్, బాల్ రావు, రామచంద్రయ్య వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని ఊట్లు కార్యక్రమాన్ని తిలకించారు.

## రైతులు సబ్సిడీ యంత్రాలకు దరఖాస్తు చేసుకోవాలి. ఏవో శిరీష



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** ఇందులోని రైతులు 2025-26 ఫామ్ మెకనైజేషన్ పథకం కింద మొత్తం 129 వ్యవసాయ పరికరాలు మంజూరు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి శిరీష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్న సన్నకారు రైతులకు 50 శాతం, పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడీపై ఈ పరికరాలు అందించబడతాయి.మండలానికి కేటాయించిన పరికరాలు ఎలా ఉన్నాయి : బ్యాటరీ/చేతి పంపులు 99, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు 15, రోటవేటర్లు 3, కల్టివేటర్లు/కేజ్ వీల్స్/డిస్క్ హ్యారో/ఎంబి ప్లవులు 7, బండ్ ఫార్మర్ 2, బ్రష్ కట్టర్ 1, పవర్ టిల్లర్ 1, స్ట్రా బెల్లర్ 1.ఇప్పటివరకు యాంత్రీకరణలో లబ్ధి పొందని రైతులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ట్రాక్టర్ ఆధారిత పరికరాలు పొందదలచిన రైతులు తమ పేరునే ట్రాక్టర్ ఆర్సీ తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రైతులు దరఖాస్తు చేసుకోవడానికి రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ట్రాక్టర్ ఆర్సీ జిరాక్స్ కాపీలను సమర్పించాలి. దరఖాస్తులు రైతు వేదిక మండల వ్యవసాయ కార్యాలయంలో స్వీకరించబడతాయి. ఎంపికైన లబ్ధిదారులు పరికరాలు సరఫరా చేసే కంపెనీ పేరుతో డీడీ తీసుకోవాల్సి ఉంటుంది.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించారు మండలంలోని ఆయా పాఠశాలల నుండి 350 పైగా విద్యార్థులు పాల్గొని జిల్లా పోటీలకు ఎంపికైనట్లు పిడి సురేందర్ రెడ్డి తెలిపారు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీరంగస్వామి ఎస్ జి ఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి బి కుమార్ పాఠశాల పీఈటీలు ఎండి కిజర్ బాబా బుచ్చారెడ్డి వహీద్ స్వామి ఈశ్వర్ సందీప్ ని ఉన్నారు.

## విద్యార్థుల కోసం గ్రీన్ బోర్డులు అందజేత



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని సిపిఎస్ పాఠశాల విద్యార్థుల కోసం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు గ్రీన్ బోర్డులను అందజేశారు, ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ప్రధానోపాధ్యాయులు కరుణ శోభన్ బాబు, కాంగ్రెస్ నాయకులు కే. పర్వతాలు, మేరె శ్రీను, అనిల్ కుమార్, ఎల్లస్వామి, బాలస్వామి, రామకృష్ణ, రాముడు,కిరణ్, రాజు, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంప్లెక్స్ ఎదుట రోడ్డు మరమ్మతులు చేయాలి

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కాంప్లెక్స్ ఎదుట రోడ్డు మరమ్మతు చేయాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాంప్లెక్స్ వద్ద బీటీ రోడ్డు కోతకు గురి అయింది, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు వచ్చే ప్రజలు, బైకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వరద నీటి ప్రభావంతో కోతకు గురైన బీటీ రోడ్డును మరమ్మతు చేపట్టి ప్రజల రాక పోకలకు గల సౌకర్యం మెరుగు పరచాలని ప్రజలు చెప్తున్నారు.

## జిల్లాలో పోషణ మాసం కార్యాచరణపై కలెక్టర్ సమీక్ష

- పోషణ మాసం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలి,
- గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు,
- సమన్వయ కార్యాచరణలపై దృష్టి,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రక్తహీనత, పోషకాహార లోపంపై అవగాహన కల్పించడానికి ప్రధాన చర్యలు,తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. పిల్లల పెరుగుదలకు, పోషణ లోపం తగ్గించుటలో, బరువు లోపం లేకుండా పోషక ఆహారాలను అందించుటలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా పని చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత అధికారులకు సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి చేపట్టనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని విడియో కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ పోషణ మాసం కార్యక్రమాల అమలుపై జిల్లాలో సమగ్ర సమీక్ష నిర్వహించి, అధికారులు మరియు సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది పోషణ మాసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుపుకోబడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రక్తహీనత, పౌష్టికాహార లోపం, తగిన ఆహారపు అలవాట్ల గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. చిన్న పిల్లలు మరియు మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి, ఆ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే పోషణ మాసం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ప్రస్తుత బరువు, వాస్తవంగా ఉండాల్సిన బరువు, ఆరోగ్య పరిస్థితుల రికార్డులను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమాచారంతో రక్తహీనత రాకుండా తగిన చర్యలను అమలు చేయవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పోషణ మాసం విజయవంతం కావడానికి అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్థాయి చర్యలలో గ్రామ సభల్లో పోషణ మాసం నిర్వహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి, శుభ్రత, సరైన త్రాగునీరు మరియు టీకాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన సమావేశాలు నిర్వహించడం, రక్తహీనత లేదా అధిక బరువు వల్ల కిశోర బాలికల్లో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించడం ముఖ్యమని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు, కార్యకర్తలు కలిసి పనిచేయి, పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సరైన పోషకాహార పద్ధతులు, శుభ్రత, త్రాగునీరు, టీకాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించాలి అని స్పష్టం చేశారు. చిన్నారులు పోషణ లోపం బారిన పడకుండా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా అన్ని కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంతేకాక, గర్భిణీ మహిళల ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రతి అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలనీ కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష అనంతరం పోషణ మాసం అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మాహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, డిపిఓ శ్రీరాములు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత కారణంగా సింగిల్ విండో ఫర్టిలైజర్ గోదాము ను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి



**ఐజ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నెలకొన్న యూరియా కొరత దృష్ట్యా జిల్లా వ్యవసాయ అధికారి (డిఏఓ) సక్రియ నాయక్ మంగళవారం నాడు స్థానిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్, బోర్ల కింద విస్తారంగా వరి పంట సాగయింది. దీనికి రైతులు ఎక్కువ శాతం యూరియానే వినియోగించడం వల్ల యూరియా తాత్కాలిక కొరత ఏర్పడిందని ఆయన అన్నారు.అయిజ సింగిల్ విండో సిబ్బంది రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా సరఫరా చేస్తున్నడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా జిల్లా యంత్రాంగం ఈ ప్రాంత రైతులకు యూరియా సరఫరా చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తుందని ఆయన అన్నారు. అయిజ మండలంలో యూరియా స్టాక్ వచ్చిన ప్రతిసారి టోకెన్ ద్వారా ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా నేరుగా రైతులకు యూరియా ఇస్తున్నామని ఆయన వివరించారు. వచ్చే రబీ సీజన్లో కూడా యూరియా కొరత ఇలానే ఉంటుందనే అపోహతో రబీలో సాగు చేసే మొక్కజొన్న తదితర పంటలకు అవసరం లేకున్నా రైతులు యూరియా కొనుగోలు చేస్తున్నారని,దీనివల్ల కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన వివరించారు. ఎన్ని ఒత్తుడులు వచ్చినా రైతులకు ఇబ్బంది కలక్కుండా వచ్చిన యూరియా స్టాకును నేరుగా అది కూడా వ్యవసాయ, పోలీస్ అధికారుల సమయంలో రైతులకు అందిస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద రైతులే ఎక్కువగా వస్తున్నారని, వారు వేయాల్సిన మూడవ కోట కాంప్లెక్స్ మరియు యూరియా ఎరువులు వేసే దశ పూర్తవుతున్నదని, త్వరలో ఒత్తిడి తగ్గి యూరియా ఫ్రీగా లభ్యమయ్యే పరిస్థితి వస్తుందని మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ అన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని విద్యార్థులకు మాన్యమైన విద్యను అందించడంతోపాటు వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నామని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ తో కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు అనంతరం విద్యార్థుల తరగతి గదులను అక్కడ అందిస్తున్నటువంటి సదుపాయాలను వారు పరిశీలించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రధాన ఏజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రతి గురుకులాలలో మాణ్యమైన భోజనం అందివ్వడంతో పాటు వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నట్లు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ప్రతి హామీని నెరవేర్చి చూపెట్టామని గుర్తు చేశారు రాబోయే రోజుల్లో విద్య వైద్యం వ్యవసాయం వంటి రంగాలలో పురోగతి సాధించే దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు అంతకుముందు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గురుకులాలలో సిబ్బంది విద్యార్థుల పైన శ్రద్ధ వహించి చదువులలో రాణించేందుకు కృషి చేయాలని తెలిపారు గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాలలో ఎంతో మెరగాయాయని మెనూ ప్రకారం భోజనం అందివ్వడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచామని రాబోయే రోజుల్లో గురుకులాలు మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవరకొండ రామచందర్ తిరుపతయ్య మిద్దె రాములు అమృత్ రెడ్డి వెంకటస్వామి నజీర్ తదితరులున్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తరలింపు రద్దు చేయాలి



**ధరూర్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ప్రభుత్వం జారీచేసిన పాత జీవో 292 ప్రకారమే రేవులపల్లి నుండి నందిమల్ల మీదుగా బ్రిడ్జి నిర్మించాలని కొత్తపల్లి నుండి ఆత్మకూర్ వరకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన బ్రిడ్జిని వెంటనే రద్దు చేయాలని గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం 121.92 కోట్ల రూపాయలతో నిర్మించాలని ప్రభుత్వం జీవో జారీ చేయగా అదే సమయంలో ప్రాజెక్టు దిగువన ఉన్న రేవులపల్లి నుంచి నందిమల్ల వరకు వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించారని తెలిపారు. అయితే గద్వాల మండలం కొత్తపల్లి నుండి వనపర్తి జిల్లా ఆత్మకూరు వరకు కొత్త హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం మరో జీవో 408 ను ప్రభుత్వం ప్రతిపాదన తీసుకురావడం అందరికీ ఇబ్బంది కరమైన విషయమని తెలిపారు. కొత్తపల్లి నుండి ఆత్మకూరు వరకు బ్రిడ్జి నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని దాంతో అదనంగా 20 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడటమే కాక దూరప్రాంత ప్రజలకు రవాణా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల సందర్శనలో భాగంగా బ్రిడ్జ్ నిర్మిస్తామని ఇచ్చిన జీవో 292 ప్రకారమే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు అఖిలపక్షం కమిటీ నాయకులు కూర అంజనేయులు, పోస్ట్ వెంకటయ్య, గజ్జలమొల్ల శ్రీను, దండోరా వెంకటయ్య, కృష్ణయ్య, వాయు భీమయ్య, గోపి, బోయ కిష్టయ్య, శివయ్య, బండ శ్రీనివాసులు,గడ్డల అరవింద్, కుర్వ మధు,ప్రశాంత్, అంజి,రమేష్, బండ శ్రీకాంత్ ప్రాంత ప్రజలు మరియు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 17 న ఉదయం 10 గంటలకు నిర్వహించే జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణలో ఎవరికి ఇచ్చిన బాధ్యతలను వారు సక్ర మంగా చేయాలని ఈ సంద ర్భంగా ఆమె లైన్ డిపార్ట్ మెంట్ అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, ఆర్డీఓ రామచంద్రనాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెరేడ్ గ్రౌండ్లో పోలీసుల రిహార్సల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 17న జరుగునున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్ సెర్మోనియాల్ గార్డ్ రిహార్సల్స్ తనిఖీ చేసి బాగా చేయాలని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ ఎస్సై లు శ్వేత, కృష్ణ చైతన్య, శిరీష, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో అనేక ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ అన్నారు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర పార్టీ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల ఒకటి నుంచి 17వ తేదీ వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలో పార్టీ జెండాలను ఎగరవేసి తెలంగాణ సాయుధ పోరాటం యోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐడబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జై చంద్రయ్య వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి వనపర్తి టౌన్ కన్వీనర్ జయమ్మ గోపాల్పేట సిపిఐ మండల కార్యదర్శి మంకాళి శాంతన్న సహాయ కార్యదర్శి కురుమూర్తి ఏదుట్ల గ్రామ కార్యదర్శి కోటయ్య బుజ్జన్న రహీం తహర్ యాదగిరి తదితరులున్నారు.

## ఊట్కూర్ ఎస్సై వి.రమేష్ చేత ఫోటో ట్రెండ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

### -హైదరాబాద్‌లో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు జరగనున్న ఫోటో ట్రెండ్ ఎక్స్‌పో కార్యక్రమాలకు ఆహ్వానం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఫోటో ట్రెండ్ ఎక్స్‌పో పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వి.రమేష్, ఫోటో అండ్ వీ డి యె గ్రా ఫ ర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఫోటో టెక్ అండ్ ఎడిట్ పాయింట్ ఇండియా సంయుక్తంగా ఫోటో ట్రెండ్ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగాలలో నూతన సాంకేతికతలు, ఆధునిక పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ లాంటి అంశాలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న ఫోటో ట్రెండ్ ఎక్స్‌పోకు ఎస్సై వి.రమేష్‌ను ఆహ్వానించినట్లు మండల అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి రఘు, కోశాధికారి శంకర్ రెడ్డి, రాఘవేంద్ర, రాము, మోనేష్, శ్రీనివాస్, సి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పొర రక్షణ అందరి బాధ్యత - ప్రతిజ్ఞ భూనిన విద్యార్థులు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర అనుబంధ విభాగాలైన బోటనీ కెమిస్ట్రీ మైక్రో బయాలజీ బయోటెక్నాలజీ కలుపుకొని జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆన్లైన్ పరీక్ష మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఓజోన్ పరిరక్షణకై 2025 ప్రపంచ ఓజోన్ దినోత్సవం యొక్క థీమ్ సైన్స్ నుండి ప్రపంచ చర్య వరకు అనే నేపథ్యంలో శాస్త్రీయ ఆవిష్కరణలు మాంట్రియల్ ప్రోటోకాల్ వంటి ప్రపంచ విధానం మరియు పరిశోధనలకు ఎలా దోహదపడ్డాయో హైలెట్ చేయడం ద్వారా ఓజోన్ పొరను రక్షించడంలో శాస్త్రీయ పరిశోధన మరియు అంతర్జాతీయ సహకారం యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుందంటూ ఇది ఓజోన్ పొరను మరమ్మత్తు చేయడంలో పురోగతికి దారితీస్తుందంటూ లైఫ్ సైన్సెస్ విద్యార్థులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ,పర్యావరణానికి కొన్ని రసాయనాలు మరియు ఉత్పత్తుల హానికరమైన ప్రభావాల గురించి మనకు బాగా సమాచారం ఉండాలి అంటూ భూమి మనకున్న ఏకైక ఇల్లు మరియు భవిష్య తరాలకు వనరులను నిలబట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆన్లైన్ పరీక్ష ఉపన్యాస పోటీలలో గెలుపొందిన లైఫ్ సైన్సెస్ విద్యార్థులైన తస్లీమ్ ఫాతిమా, ఎస్. చైతన్య, పి. హారతికి జంతుశాస్త్ర విభాగధిపతి డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులంతా కలిసి ఓజోన్ స్నేహపూర్వక పౌరులుగా ఉండాలని వాతావరణంలోకి ఓజోన్ క్షీణతకు కారణమయ్యే పదార్థాల ఉద్గారాలను పరిమితం చేయడానికి మరియు నియంత్రించడానికి అలాగే భూమిపై ఉన్న అన్ని రకాల జీవులను రక్షించడానికి మేము అన్ని ప్రయత్నాలు చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులైన బి శ్రీలత, అదిభాతాజ్, జె.స్వాతి, డాక్టర్.సీ. హెచ్. శివప్రసాద్, యం.వెంకటరమణమూర్తి , డాక్టర్ బి.మధుసూదన్ పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన్న రైతన్న

**- ఎమ్మెల్యే కు అన్నదాతల సమస్యలు పట్టవా?**

**- ఆరు రోజులైనా టోకెన్లు ఇవ్వరంటు రైతుల ఆగ్రహం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గత కొద్ది నెలలుగా యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్న జిల్లా రైతాంగం మంగళవారం ఆగ్రహం కట్టలు తెంచుకుంచుకిని రోడ్డెక్కారు. ఆరు రోజులు అయినా టోకెన్లు లభించకపోవడంతో విసిగి వేసారిన రైతన్నలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాను అష్టదిగ్బంధనం చేసి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. వారం క్రితం ఒక్క టోకెన్ సంపాదించిన రైతులు కొందరైతే, అసలే టోకెన్లు దొరకక ఆగమాగం అయిన రైతులు ఉదయం అంబేద్కర్ చౌరస్తా ను అష్టదిగ్బంధనం చేసి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. నారాయణపేట జిల్లాలో గత కొంత రోజులుగా యూరియా కోసం నానా అగచాట్లు పడుతున్న రైతులకు సరైన సమయంలో సరిపడా యూరియా కోసం టోకెన్లు ఇవ్వకపోవడంతో పరిపరి విధాలుగా పలుమార్లు రైతులు క్షోభ పడ్డారు .అట్టి రైతులకు ఈనెల 10వ తేదీ నాడు వర్షంలో సైతం తడుస్తూ క్యూ లైన్ లో నిలబడ్డప్పటికీ టోకెన్లు లభించక నానాయాతనపడ్డ రైతులు ఆరు రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో అంబేద్కర్ చౌరస్తలో రాస్తారోకోకు పూనుకున్నారు. రైతులకు యూరియా అందించని అసమర్థ ప్రభుత్వాలు గద్దె దిగాలంటూ నినాదాలు చేస్తూ హొరెత్తించారు. రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమైందనీ జిల్లా అధికారులు కూడా యూరియా తెపించండంలో విఫలైందన్ని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడే నాయకులే కరువయ్యారని వైట్ కలర్ లీడర్లకు మాత్రం దొడ్డి దారిన బస్తాలకు బస్తాలు ఇచ్చి పంపించారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి ధర్నా కార్యక్రమంలో వల్లంపల్లి,అప్పక్ పల్లి, జాజాపుర్,బోయిన్ పల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామ రైతులు తమ గోడును వెల్లబుచ్చారు. తక్షణమే ఆయా గ్రామ పంచాయతీ రైతు వేదికల ద్వారా ఆ గ్రామాల రైతులకు టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. మంగళ వారం మండల పరిధిలోని మానాజీపేట, వల్లభ పూర్, రాంపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల వారిగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి శుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా ఎఫ్ ఆర్ ఎస్ 100% నమోదయ్యే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజ్ హెచ్ ఓ డి గా డా రామరాజు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి. రమేష్ బాబు ,డాక్టర్ పండుగ రామరాజు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, విభాగాధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ పండుగ రామరాజు ఉస్మానియా యూనివర్సిటీలో మాస్టర్ డిగ్రీ, బిట్స్ పిలానీలో పీహెచ్డీ మరియు ఐఐటి మద్రాస్ లో పోస్ట్ డాక్టోరల్ ఫెలో గా పనిచేశారు. డా రామరాజు ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు రిజిస్టర్ పాలమూరు విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ ప్రిన్సిపల్ ఇంజనీరింగ్ కాలేజ్ పాలమూరు విశ్వవిద్యాలయం కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సాయి కిరణ్ ,టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని డా రామరాజు తెలియజేశారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. మంగళ వారం మండల పరిధిలోని మానాజీపేట, వల్లభ పూర్, రాంపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదుల వారిగా తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి శుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా ఎఫ్ ఆర్ ఎస్ 100% నమోదయ్యే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వారు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రవణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీ ఓ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి రవితేజ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలపతిరావు, దూ రెడ్డి సురేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోడేండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, యూత్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, పుట్ట రాము, చామంతి రాజు, బాల పీరు, బండారి విష్ణు తదితరులున్నారు.

## ప్రజా పాలన వేడుకలకు పిలుపునిచ్చిన వివిధ శాఖ అధికారులు

**మద్దూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి మద్దూరు మండలల్లో ఈ నెల 17 న ఉదయం 9 గంటలకు నిర్వహించే జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి అధికారులు అనదికారులు పాల్గొనాలని ఉమ్మడి మండల అదికారులు కోరారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి


**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో మంగళవారం టీచర్స్ డే మరియు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా, మెమెంటో మరియు బ్యాడ్జెస్ అందజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని వారు కోరారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధనకై అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవేందర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అవగాహన సదస్సు - మున్సిపల్ కమిషనర్ ఖాజ ఆరిపుద్దీన్



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు మంగళవారం 11వ వార్డు లో డెంగ్యూ మలేరియా వ్యాదుల నివారణ అవగాహన మరియు డ్రై డే కార్యక్రమాలను మునిసిపల్ కమిషనర్ ఖాజా అరీఫుద్దీన్ ఇంటింటికి తిరిగి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ. ఇంటి పరిసరాలలో కుండలలో, టైర్ లలో, కులర్ లలో, పూల కు%శీ%డి లలో నీరు నిల్వ లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి బయట ఉండే సంపు లేదా నీటి తొట్టె లలో నీళ్ళని రోజువారీగా శుభ్రం చేసుకోవాలన్నారు. డెంగ్యు మలేరియా మరియు డ్రై డే కార్యక్రమాల పైన వార్డు ప్రజలకు అవగాహన నిర్వహించారు. డెంగ్యూ మలేరియా వ్యాదులను అరికట్టడ%శీ% మనందరి భాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమలలో మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ మిరాజ్ అహ్మద్, వార్డు అధికారులు అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపల్ కార్యాలయ ముట్టడి రోజున కమిషనర్ గైర్హాజరుకు పలు అనుమానాలకు దారితీస్తోంది



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సమస్యలపై అఖిలపక్ష కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. సోమవారం అఖిలపక్ష కమిటీ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టినప్పటికీ, అప్పటి నుంచి మంగళవారం వరకు కూడా మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి హాజరు కాకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. కమిషనర్ ఉన్నతాధికారుల అనుమతితోనే కార్యాలయానికి హాజరు కాలేదా? లేక స్వయంగా నిర్ణయం తీసుకుని గైర్హాజరయ్యారా అయిజ పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారు ఉన్నప్పటికీ, ఆయన అనుమతి తీసుకున్నారా లేదా? ఈ ప్రశ్నలకు ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికీ మున్సిపల్ కమిషనర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలు ఏమిటి? నిజంగానే ఉన్నతాధికారుల మద్దతు ఉందా? లేక అధికారుల మధ్య నిర్లక్ష్యం కారణమా? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలను లెక్క చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించే మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని అయిజ ప్రజలు కోరుతున్నారు.

## చిన్నారులను బడిలో చేర్పించిన అధికారులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కేడిదొడ్డి మండల కేంద్రంలోని నందిన్నె గ్రామంలో డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి. పొలాల వద్దకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య పైన అవగాహన కల్పించడం జరిగింది. విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకుంటారు. విద్యకు పేదరికం అడ్డు రాకూడదు , ప్రభుత్వం మీలాంటి వారి కోసమే ఉచిత విద్యను ప్రవేశపెట్టిందని తల్లిదండ్రులకి అవగాహన కల్పించి. తిరిగి స్కూల్లో జాయిన్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ నందిన్నె జి హెచ్ ఎం ఎన్ విజయ్ భాస్కర్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పద్మ, నవీన్, పాఠశాల బృందం, వీరేశ్ నాగరాజు,సిఆర్పి శివరాజ్ పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి - ఏబీవీపీ



**ఐజ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఐజ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ లను విడుదల చేయాలని అన్ని కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో నిరసన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమాలతో విద్యార్థుల బలిదానాలతో ఆనాడు రాష్ట్రం సంపాదించుకుంటే ఇప్పుడు అదే రాష్ట్రంలో నే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఏదైతే గురుకులాల్లో విద్యార్థులు ఎంతోమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో చనిపోవడం జరిగింది అలాగే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8600 కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎఫ్డి-సి ఓ కన్వీనర్ వెంకటేష్ మరియు నగర సంయుక్త కార్యదర్శి నరేష్ నగర కమిటీ సభ్యులు శ్రీహరి రహీం టీ నరేష్ వేణు బన్నీ బలరాం అశోక్ వంశి పరుష మహేంద్ర ఉమేష్ కళాశాల విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినం అధికారికంగా నిర్వహించాలి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ, ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయింది. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైంది. భారత్ మాతా కీ జై నినాదం శిక్షార్హం అయ్యింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ససేమిరా అన్న నిజాం సొంత ఇస్లామిక్ దేశంగా ఉండాలని భావించాడు, కుదరని పక్షంలో పాకిస్తాన్ తో హైదరాబాద్ ను కలిపే ప్రయత్నం చేశాడు. నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజల వీరత్వానికి, 'ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో, భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు సమత, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్య వర్గ సభ్యుడు అనిల్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,నరసింహ శెట్టి, బిజెపి సీనియర్ నాయకులు గాంజ సాయి, అసిఫ్,వాసు,తదితరులు ఉన్నారు.

## లారీని ఢీ కొట్టిన కారు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలో %చీఎ% 44 రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హైదరాబాద్ కు చెందిన అనేపు శ్రీనివాసరావు వయసు 52 సంవత్సరాలు కుటుంబ సమేతంగా హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళ్తుండగా కారు నెంబర్. టీఎస్ జీరో సెవెన్ కే జీ 7317 కారులో పోతుండగా ముందు వెళ్తున్న లారీ నెంబర్ ఎన్ఎల్ 01 ఏఈ 5123 గల డ్రైవర్ ఫైజాన్ సడన్గా బ్రేక్ వేయడం వలన కారు కంట్రోల్ తప్పి లారీ వెనుక భాగంలో ఢీకొనడంతో కార్ డ్రైవర్ సతీష్ చంద్రకు. పక్కన కూర్చున్న యశ్వంత్ చంద్రకు తల కన్ను ముక్కు భాగాలలో రక్త గాయాలు అయినయి అని పెబ్బేరు ఎస్సై 2. దివ్య. తెలిపారు ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సామాజిక బాధ్యతలో "యాత్ర దానం"..
## -వినూత్న పథకానికి టీ జి ఎస్ ఆర్ టి సి శ్రీకారం
## -గోడపత్రిక ఆవిష్కరణ - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, మేజర్ న్యూస్ :** సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రా దానం' అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో యాత్ర దానం పథకం కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రా దానం' అనే వినూత్న పథకానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందన్నారు. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ మహోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాల సమయంలో పేద విద్యార్థులకు విజ్ఞాన యాత్రలు, భక్తులు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు, విహార యాత్రలకు తీసుకెళ్ళడానికి సంస్థ ద్వారా బస్సులను బుక్ చేసి తీసుకెళ్ళడమే ఈ 'యాత్ర దానం' ముఖ్య ఉద్దేశమన్నారు. ఆర్టీసీ డిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### యూరియా కోసం తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ వనపర్తి జిల్లా నియోజకవర్గ కార్యదర్శి రమేష్ ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరామ్ లు విమర్శించారు మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేంద్ర ప్రభుత్వం సకాలంలో సరఫరా చేసి ఉంటే రైతులకు కష్టాలు వచ్చేవి కావని అన్నారు పనులు వదులుకొని బస్తా యూరియా కోసం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు తడిగాపు కాస్తున్నారని దొరకక నిరాశతో వెళ్లిపోతున్నారని వరి పైర్లు పొట్ట దశకు వస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు యూరియా వెయ్యకుంటే దిగుబడి తగ్గుతుందని అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు యూరియాను సింగిల్ విండో కార్యాల వద్దనే కాకుండా రైతు వేదికల వద్ద గ్రామాల్లో ప్రైవేటు డీలర్ల ద్వారా అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ జై చంద్రయ్య కృష్ణవేణి జయమ్మ మండల కార్యదర్శి మంకలి శాంతయ్య మండల సహాయ కార్యదర్శి కురుమూర్తి బుచ్చన్న తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**కోడేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలపతిరావు, దూ రెడ్డి సురేందర్ రెడ్డి చేతులమీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం వినియోగించుకో వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోడేండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, యూత్ అధ్యక్షుడు జగన్మోహన్ యాదవ్, పుట్ట రాము, చామంతి రాజు తదితరులు ఉన్నారు.

## లాన్ టెన్నిస్ లో ప్రతిభ చూపిన ఏ ఎస్పీని అభినం దించిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** లాన్ టెన్నిస్ టోర్నీలో ప్రతిభ చూపిన నారాయణపేట అడిషనల్ ఎస్పీ రియాజ్ హల్ హక్ ను జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అభినందించారు హైదరాబాదులో జరిగిన 22వ ఓపెన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్షిప్ నేషనల్ లెవెల్ లో 55 ఏజ్ కేటగిరిలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ ,మల్టీ జోన్ -1 జి పి చంద్రశేఖర్ రెడ్డి లు లాన్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో పోటీపడి ఫైనల్ లో జూబ్లీ హిల్స్ టీమ్ పై గెలుపొం దారు. ఈ సందర్భంగా నారా యణపేట జిల్లా నుండి పాల్గొన్న అదనపు ఎస్పీని, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధుల పట్ల కర్తవ్యం నిబద్ధతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబర చడం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణం అని అన్నారు. అదనపు ఎస్పీ సాధించిన విజయం యువ పోలీసులకు ఎంతో స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని మరిన్ని విజయాల సాధించాలని ఆకాంక్షించారు.

## పదోన్నతి పై వెళుతున్న ఉపాధ్యాయనీలను సన్మానించిన ప్రధానోపాధ్యాయురాలు.



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** ఇటీవల ఉపాధ్యాయులకు జరిగిన పదోన్నతులలో ప్రాథమికోన్నత పాఠశాల అచ్చంపేట మండలం పలకపల్లి నుండి ముగ్గురు ఉపాధ్యాయులు బిల్ ఖిస్ (జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పునుంతలకు), తిరుపతయ్య గౌడ్ (జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా జడ్.పి.హెచ్.ఎస్ నడింపల్లికి) మరియు కల్పన( పిఎస్ హెచ్ఎంగా సిపిఎస్ లింగాలకు) పదోన్నతి పై వెళ్లిన సందర్భంగా పాఠశాలలో మంగళవారం పలకపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఏడు సంవత్సరాల నుండి వారు పాఠశాలలో పనిచేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ ఇక్కడ విద్యార్థులకు చక్కగా బోధించి విద్యార్థుల మనసులను చూరగొన్నారని, వారు వెళ్లిన పాఠశాలలో కూడా మంచిగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి మంచి పేరు సంపాదించాలని ఆశించారు. అనంతరం పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పలకపల్లి పాఠశాలలో పనిచేసి తాము వెళుతున్నందుకు గర్వంగా ఉందని ఇక్కడి పిల్లల ఆధరబిమానాలు తమను ఎంతగానో ప్రభావితం చేశాయని పదోన్నతి వచ్చినప్పటికీ తమకు బాధగా ఉందని ఉద్యోగ ధర్మంలో ఇది సాధారణమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ ముదిరాజ్, సాయి జ్యోతి, విజయ్ కుమార్, జగన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.
### సిఐటీయు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గిరిజన ఆశ్రమ పాఠశాలలోని హాస్టల్లో పనిచేస్తున్న డైలీవైస్, కాంటిన్జెంట్ వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి నిరవదిక సమ్మె విరమింపజేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు డిమాండు చేశారు. మంగళ వారం కల్వకుర్తి లోని గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద ఐదు రోజులుగా నిరవధిక దీక్ష చేపట్టిన కార్మికుల దీక్ష శిబిరం వద్ద పాల్గొని మద్దతు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తుందని 20 ఏండ్లుగా పనిచేస్తున్న కార్మికుల శ్రమను ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు, జీవో నెంబర్ 64 ప్రకారం గతంలో ఉన్న జీతాలను తగ్గించి ఇవ్వటం బాదకరమన్నారు, వెంటనే జీవో నెంబర్ 64 రద్దుచేసి పాత పద్ధతిలో కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా వారికి కనీసం నెలకు 26,000 వేతనం ఇస్తూ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి పండగ సెలవులు వారాంతపు సెలవులు అమలు చేయాలని అన్నారు. ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 2014 వరకుఐదు సంవత్సరాలు సీనియారిటీ ఉన్నవారిని పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ. మల్లయ్య, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, కార్మికులు రవి, నరసమ్మ, అలివేల, యాదమ్మ, నీల, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ల బ్ధి దా ా ం ల క ం మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వారు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రవణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీ ఓ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి రవితేజ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలపతిరావు, దూ రెడ్డి సురేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోడేండ్ల సురేష్, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, యూత్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, పుట్ట రాము, చామంతి రాజు, బాల పీరు, బండారి విష్ణు తదితరులున్నారు.

### ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే విమోచనాని అధికారికంగా నిర్వహించడం లేదు : బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. పత్రికేయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఆగస్టు 15 1947న దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణ మాత్రం నిజాం నియంతృత్వం రజాకార్ల ఆకృత్యాల మధ్య వందేమాతరం ఉచ్చారణ నేరమై జాతీయ జెండా నిషేధానికి గురైందని ఖాసీం రజ్వీ ఆధ్వర్యంలోని రజాకర్లు మనుషులను వరుసలో నిలబెట్టి కాల్చి చంపడం చెట్లకు కట్టి సామూహికంగా ఉరి తీయడం మహిళలచే నగ్నంగా బతుకమ్మలాడించడం హత్యలు అత్యాచారాలు దోపిడీలు దొమ్మిలు నిజాం రాజ్యంలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారని విమర్శించారు. మహారాష్ట్ర కర్ణాటక పలు జిల్లాలతో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలపకుండా ఇస్లామిక్ దేశంగా చేసే ప్రయత్నంలో ఉండగా ఆపరేషన్ పోలో సైనిక చర్య ధార ఉక్కుమనిషి భారత ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజం 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు లొంగిపోవడంతో స్వాతంత్ర సిద్ధించిందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామన్న టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మతోన్మాద ఎంఐఎంకు భయపడి పార్టీ ఆఫీసులో తప్ప అధికారికంగా నిర్వహించడం లేదని కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హెూంశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో అధికారికంగా విమోచన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని రేపు కూడా అధికారిక విమోచన దినోత్సవానికి భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పట్నవిస్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొంటున్నారని 2029లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్రమంతా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా కోశాధికారి వండారు కుమారస్వామి బండారు కుమారస్వామి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పెద్దకొత్తపల్లి మండల స్థాయి క్రీడలు ప్రారంభించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆటలపై ప్రత్యేక దృష్టి సారించి రాణించాలని అప్పుడే విద్యార్థి పరిపూర్ణంగా ఎదుగుతాడని తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడల్లో రాణించినప్పుడే రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తారని అందుకు అనుగుణంగా క్రమశిక్షణతో కృషి చేయాలన్నారు.కబడ్డీ, వాలీబాల్, కోకో వంటి ఆటల్లో అండర్-14 బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులను అభినందిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఆధర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, స్థానిక పాఠశాల హెచ్.ఎం., మండల విద్యా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, వ్యవసాయ కమిటీ చైర్మన్ దండు నరసింహ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ సర్పంచులు చిన్నయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త యాపట్ల మల్లయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేశారు.

### ప్రతి కుటుంబానికి భీమా పాలసీతో రక్షణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబానికి జీవిత భీమా పాలసీలు రక్షణా ఉంటుందని ఎల్ ఐ సి ఎస్ డి ఎం .కే.సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఎల్ఐసి జైత్రయాత్ర క్యాంపియన్ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు ఏజెంట్ ల ఇంటికి వచ్చి సన్మానం చేసే కార్యక్రమంలో భాగంగా సంధ్యారాణి జాజాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ ఏజెంట్ మండికి ఆనంద్ విజేతగా ఎంపిక కావడం చేత ఏజెంట్ ఆనంద్ ఇంటికి వచ్చి మహారాజ సన్మానం చేసారు. ఆమె మాట్లాడుతూ బీమా ప్రతి కుటుంబానికి అవసరమని ప్రతి ఒక్కరూ బీమా పాలసీ చేసుకొని దిమాగా ఉండాలని సూచిం చారు కార్యక్రమంలో మార్కె టింగ్ మేనేజర్ ప్రసాద్ రావు, పాలమూరు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధు కుమార్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ నారాయణపేట బ్రాంచ్ మేనేజర్ రమేష్ డెవ లప్మెంట్ ఆఫీసర్ సంగమేశ్వర్ లియాఫి అధ్యక్షులు బసి రెడ్డి ,ఏజెంట్స్ నసీర్ వెంకటేష్ ఫజల్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజ్ హెచ్ ఓ డి గా డా రామరాజు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి. రమేష్ బాబు ,డాక్టర్ పండుగ రామరాజు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, విభాగాధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ పండుగ రామరాజు ఉస్మానియా యూనివర్సిటీలో మాస్టర్ డిగ్రీ, బిట్స్ పిలానీలో పీహెచ్డీ మరియు ఐఐటి మద్రాస్ లో పోస్ట్ డాక్టోరల్ ఫెలో గా పనిచేశారు. డా రామరాజు ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ వైస్ ఛాన్సలర్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు రిజిస్టర్ పాలమూరు విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ ప్రిన్సిపల్ ఇంజనీరింగ్ కాలేజ్ పాలమూరు విశ్వవిద్యాలయం కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాన్ టీచింగ్ సాయి కిరణ్ ,టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని డా రామరాజు తెలియజేశారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు పరుచుకోవాలి :

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు పరచుకోవాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి రజని ఆదేశాలనుసారం మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ అక్షర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది. అని తెలియజేశారు. అదేవిధంగా బాల్యవివాహాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి పాఠశాల కరస్పాండెంట్ సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## సూర్య ఘర్ యోజన స్కీమ్ పథకం పై హర్షం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సూర్య గర్ యోజన స్కీమ్ పథకం ప్రవేశ పెట్టడం పట్ల బిజెపి మండల శాఖ వర్షం వ్యక్తం చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని ప్రవేశపెట్టినఈ పథకం ద్వారా మండలంలోని బుద్ధారం ఏదుట్ల గ్రామాలలో సూర్యకాంతితో విద్యుత్ దీపాలను గృహదారులకు వినియోగించుకునే విధంగా సబ్సిడీ స్కీమును ప్రవేశపెట్టి మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడానికి అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశం పెట్టారని స్వస్తి నారి సాసక్తి అభియాన్ అనే కార్యక్రమాన్ని మహిళల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టినట్లు మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు.



## రామ్ రెడ్డి పల్లి లో కుక్కల బెడత నివారించాలి

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలో రాంరెడ్డి పల్లి గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. చాలా కాల%శీ%గా కుక్కల బెడదతో పలు అగచాట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీధుల వెంట కుక్కలు చిన్నారులు, వృద్ధులు, తదితరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి, ఇంటి నుంచి బయటకు రావాలంటేనే కుక్కల బారిన పడుతున్నామని, ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా కుక్కల బెడదను నివారించాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని చెప్తున్నారు.



# గత ఏడాది వరదల కారణంగా దెబ్బ తిన్నా రహదారులు, భవనాలకు మంజూరైన పనుల వినియోగానికి సంబంధించిన యూసీ లు సమర్పించాలి.

**- ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం.**




**వనపర్తి, మేజర్ న్యూస్:** గతేడాది వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, భవనాల మరమ్మతుల కోసం మంజూరైన ఎస్డిఆర్ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించి వేగంగా యూసీలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఎస్ డి ఆర్ ఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించిన అంశంపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, భవనాల మరమ్మతుల కోసం మంజూరైన నిధుల వినియోగానికి సంబంధించి వేగంగా యూసీలు సమర్పించాలని ఆదేశించారు. పనులు పూర్తిచేసి యూసీలు సమర్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. అదేవిధంగా, కొత్త మరమ్మతు పనులకు సంబంధించి ప్రతిపాదనలు ఫోటోతో సహా పంపించాలని తెలియజేశారు. అధికారులు తమ పరిధిలోని మరమ్మత్తు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు డి సెక్షన్ ద్వారా ఎంత త్వరగా ఇస్తే అంత త్వరగా పనులు మంజూరు అవుతాయని తెలిపారు. తద్వారా పనులు కూడా వేగంగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. ఈ వారంలోగా ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అధికారులు పంపించే ప్రతిపాదనలకు సంబంధించి రిపేర్ వర్క్స్ యొక్క ఫోటోలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ మధు, డి సెక్షన్ సూపరింటెంట్ మదన్, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ జి ఎఫ్ మండల స్థాయి గేమ్స్ ప్రారంభం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలం జడ్పిహెచ్ఎస్ లాల్ కోట గ్రామంలో మండల స్థాయి ఆటల పోటీలు అండర్ 17 మంగళవారం మండల విద్యాశాఖ మండల విద్యాధికారి పి మురళీకృష్ణ సూచనలకు అనుగుణంగా ప్రారంభమయ్యాయి మండల వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహణలో కబడ్డీ వాలీబాల్ ఖో ఖో పోటీలు లో మండలం నందలి బాల బాలిక క్రీడాకారులు దాదాపు 500 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. అండర్ 17 బాలికల ఖో ఖోనందు ప్రథమ బహుమతి కేజీబీవీ సీసీ కుంట బాలుర విభాగంలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ విద్యార్థులు, బాలికల కబడి పోటీలలో జెడ్పిహెచ్ఎస్ లాల్ కోట ప్రథమ బహుమతి బాలుర కబడి విజేతలు ఎం జె పి సి సి కుంట,వాలీబాల్ బాలురు ఎం జె పి ,బాలికల వాలీబాల్ కస్తూరిబా బాలికలు ప్రథమ బహుమతి సాధించారని విజయం ఎస్ జి ఎఫ్ గేమ్స్ నిర్మాణ కమిటీ వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేందర్ శ్రీనివాసులు రాఘవేందర్ ప్రసన్న, మమత మల్లేష్ , రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాల్ కోట ఉపాధ్యాయులు గంగయ్య రాజశేఖర్ ఈశ్వరయ్య శివకుమార్ సి ఆర్ పి విజయసింహాతదితరులు పాల్గొన్నారు రేపు అండర్ 14 బాల బాలికలకు కబడ్డీ వాలీబాల్ ఖో ఖో పోటీలు మరియు బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జి ఎఫ్ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, వెంకటేష్, లాలకోట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలి.



**వనపర్తి, మేజర్ న్యూస్:** క్రైస్తవులందరూ ఐక్యతగా ఉండి సమాజంలో తమ అభివృద్ధిని సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్ సూచించారు. మంగళవారం ఆయన వనపర్తి జిల్లాను సందర్శించారు. జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో క్రిస్టియన్ మతస్తులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకునే అంశాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సెక్యులర్ ప్రభుత్వం నడుస్తుందని, అన్ని కులాలను సమానంగా ఆదరిస్తూ, అన్నీ కులాలు, మతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందున జిల్లాలోని క్రైస్తవ సోదరులు అందరూ సమిష్టిగా ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చాలా వివక్షకు గురవుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో చర్చి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలకు కేటాయించాలని, ప్రతి గ్రామంలో సమాధుల కొరకు స్థలం కేటాయించాలని వాటికి ప్రహరీలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో, పట్టణ కేంద్రములో క్రిస్టియన్ సామాజిక భవనం మంజూరు చేయాలని కోరారు. మైనారిటీ ముస్లింలకు హజ్ యాత్రకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నట్లే క్రైస్తవులకు జెరూసలేం యాత్రకు వెళ్ళేందుకు ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందజేయాలని కోరారు. క్రైస్తవులు తమ ఇళ్ళలో ప్రార్థన చేసుకునే హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జలుద్దీన్, జిల్లాలోని పాస్టర్లు, క్రిస్టియన్ మత పెద్దలు, సంఘం నాయకులు పాల్గొన్నారు..

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**ఐజ మేజర్ న్యూస్ :** మంగళవారం అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ప్రెస్ నోట్ లో మాట్లాడుతూ మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 అనగా నేడు పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం శాంతినగర్లో నిర్వహించడం జరుగుతున్నది, స్థలం ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో శివసాయి కాంప్లెక్స్ దగ్గర జరుగుతున్నది. కావున అయిజ మండలం నుండి పెద్ద మొత్తంలో కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం ఇవ్వాలని అన్నారు. అన్ని దానాలలో కెల్లా రక్త దానం చాలా గొప్పది ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది. కాబట్టి జన్మదినాన్ని పురస్కరించుకొని కేకులు శాలువాలు మిగతా హంగామా హర్బాటలు లేకుండా ఇలాంటి రక్తదానాలు స్వచ్ఛభారత్ మేధావులకు మరియు వికలాంగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలని ఈ ప్రెస్ మీట్ ద్వారా తెలియజేయడం జరుగుతున్నది అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ యాదవ్ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, మను రెడ్డి నాగరాజు స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
నారాయణపేట్ జిల్లా : మద్దూరు, కొత్తపల్లి
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757